తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
12 నవంబర్ 2025
పేజీలు : 08








# లక్ష్యాలతో ఎదగాలి... రాజకీయాల్లోనూ రాణించాలి

## ఆదివాసీ యువత ప్రపంచాన్ని చుట్టొచ్చేలా ప్రోత్సాహం

- గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి
- సమ్మేళనంలో పాల్గొన్న మధుయాష్కీ గౌడ్

**హయత్ నగర్, నవంబర్ 11 (జనం సాక్షి) :** ఆదివాసి గ్రామాల నుంచి వచ్చిన యువత తాము ఎంచుకున్న లక్ష్యం వైపు పట్టుదలతో కృషిచేసి.. ఉన్నత స్థానాలకు ఎదగాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ సౌజన్యం తో మేరా యువభారత్ ఆధ్వర్యం లో వారం రోజులపాటు జరగనున్న 17వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ను (ఆదివాసి యువత సమ్మేళనం) కార్యక్రమం రాజేంద్రనగర్ లోని టీజీకాబ్ - సీటి లో ప్రారంభించారు. చత్తీస్గడ్, ఒడిస్సా, జార□ండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఆదివాసి యువత హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా మధు యాష్కి గౌడ్ హాజరై, సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, లాయర్లు కావాలన్నా లక్ష్యాలే కాకుండా రాజకీయాల్లోనూ రావాలని వారు సూచించారు. ఆదివాసి యువతకు రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించిందని, మహిళలకు 33% రిజర్వేషన్ కూడా అమలు కానున్నాయని.. గ్రామ సర్పంచ్ నుంచి ఎంపీ వరకు పోటీ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

ఇప్పటికీ చాలా ఆదివాసి గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, బస్సు, రోడ్డు సదుపాయాలు లేకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ నిర్మాణం లో ఆదివాసీల పాత్ర ఎంతో ఉందని, వారి శ్రమకు సరిపడా సంపద దక్కటం లేదన్నారు. సామాజిక, ఆర్థిక, అసమానత నక్సలిజం వైపు ఆ ప్రాంతాల యువత వెళ్తున్నారన్నారు. అందుకే చత్తీస్గడ్ ఒడిస్సా జారండ్ రాష్ట్రాలలో ఆదివాసీలకు సంపద లో వాటా దక్కాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు చెప్పారు. ఆదివాసి యువత గ్రామస్థాయిలోనే ఆగిపోకుండా... ప్రపంచాన్ని చుట్టి రావాలని, తమ ఎదుగుదలతో పాటు.. తాము పుట్టి పెరిగిన ప్రాంతాలని అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడిపించాలని వారు సూచించారు.

హైదరాబాద్ నగరంలో నడుస్తున్న ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో తమ అభిప్రాయాలను పంచుకోవాలని, కొత్త ఆవిష్కరణలతో తమ జీవితాలకు కొత్త బాటలు వేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా, మేరా యువ భారత్ స్టేట్ డైరెక్టర్ అన్షుమాన్ ప్రసాద్, రిటైర్డ్ డైరెక్టర్ పి. వైద్యనాథ్ రావు, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కుష్బూ గుప్తా, ఎన్ఎస్ఎస్ యూత్ ఆఫీసర్ సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి నీతి-2025తో కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర : చుక్కా రాములు

- చర్లపల్లిలోని ఎపిరోక్ ఎంప్లాయిస్ యునియన్ ఆధ్వర్యంలో “శ్రమశక్తి నీతి-2025 “ పై సెమినార్



**కాప్రా, నవంబర్ 11 (జనం సాక్షి ) :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన లేబర్ పాలసీ శ్రమశక్తి నీతి - 2025 రాజ్యాంగ విరుద్ధమైందని, ఇది కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు మండిపడ్డారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చర్లపల్లి పారిశ్రామిక వాడలోని ఎపిరోక్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యనిర్వక అధ్యక్షుడు జి.రాంబాబు అధ్యక్షతన మంగళవారం‘శ్రమశక్తి నీతి-2025తో కార్మికవర్గంపై దాడి’ అంశం పైన జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను బలహీనపరిచే దిశగా అడుగులు వేస్తోంది. అక్టోబర్ 8న విడుదల చేసిన శ్రమశక్తి నీతి-2025 అనే నూతన లేబర్ పాలసీ రాజ్యాంగంలోని సామాజిక న్యాయం, సమానత్వం, శ్రమకు గౌరవం వంటి విలువలకు విరుద్ధంగా ఉంది అని పేర్కొన్నా రు. దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే కోట్లాది కార్మికులపై ప్రభావం చూపే ఈ విధానాన్ని యూనియన్లతో చర్చించకుండా, ఏకపక్షంగా అమలు చేయడం అప్రజాస్వామిక చర్య. కొత్త పాలసీ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులపై యజమానుల నియంత్రణను మరింత పెంచి, వేతన హామీలు, పని గంటల పరిమితి, భద్రత వంటి అంశాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడమే ఈ విధా నం లక్ష్యం. దేశ నిర్మాణంలో కీలకమైన కార్మిక వర్గాన్ని కార్పొరేట్ల లాభం కోసం, త్యాగం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ఈ లేబర్ పాలసీని రద్దు చేయించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతుంది అని స్పష్టం చేశారు.

**కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలి.. కె.ఎస్.ఎస్. మణికంఠ**

సెమినార్‌లో ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. మణికంఠ మాట్లాడు తూ.. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు ఎదురొడ్డి అన్ని యూనియన్లు, కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. శ్రమశక్తి నీతి 2025 పేరుతో కార్మిక హక్కులను హరించే ప్రయత్నాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రతి ఉద్యోగి చైతన్యంతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సహాయ కార్యదర్శి జి ఎస్ దుర్గాప్రసాద్, కార్యనిర్వాక కార్యదర్శి ఈ.చంద్రశేఖర్, ఆఫీస్ బేరర్లు, కార్మికులు పాల్గొన్నారు.

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతృత్వంలో ఘనంగా

# జాతీయ విద్యా దినోత్సవము



**శేరిలింగంపల్లి, నవంబర్ 11 (జనంసాక్షి) :** భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొండాపూర్ డివిజన్ పరిధి గచ్చిబౌలిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలయందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతృత్వంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డిపార్టుమెంట్‌కు సంబంధించిన ఆచార్య తాళ్ళ సుమాలితో కలిసి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతరత్న అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించగా కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని రెహానా బేగం అధ్యక్షత వహించారు. అనంతరం వారిరువురు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి మరియు విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. ఆజాద్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా స్వాతంత్రోద్యమంలో పది సంవత్సరాలపాటు కారాగార శిక్షను అనుభవించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడుగా అభివర్ణించారు. ఆజాద్ పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడని వారన్నారు. ఆయన బహుభాషా కోవిదుడని, అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ భాషలలో అనర్గళంగా మాట్లాడగల సమర్థత కలిగిన వ్యక్తి అని వివరించారు. మౌలానా విద్యతోపాటు సంగీత, సాహిత్య, లలితకళల సర్వతోముఖాభివృద్ధికి అకాడమీల ను నెలకొల్పి దేశ నాయకులకు ఆదర్శవంతంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. చిన్నపిల్లలకు 6 సంవత్సరాలనుండి 14 సంవత్సరాలవరకు ఉచిత నిర్బంధవిద్య ఉండాలని, బాలికలు విధిగా పాఠశాల లకు వెళ్ళాలని కొత్త కొత్త కార్యాచరణలను రూపొంది ంచి అమలు చేయడం జరిగిందన్నారు. ఆయనచేసిన విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో గౌరవించడంతోపాటు ఆయన జన్మదినమైన నవంబరు 11ను 2008వ సంవత్సరము నుండి జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు జి. రాములు, జి. హన్మంతు, కె. మోహన్, మహేష్ గౌడ్, జగదీష్, విద్యార్థినీవిద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**కేశంపేట, నవంబర్11(జనంసాక్షి):** మండల పరిధిలోని లింగంధన గ్రామానికి చెందిన గండికోట జంగమ్మ నాలుగు రోజుల క్రితం మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను మంగళవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండేల రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిళ్ల ప్రతాప్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లికంటి బాలయ్య, ఎన్. పురుషోత్తం, ఎన్. బలరాం, కె. గుమ్మడయ్య, ఎన్. నర్సింహా, ఎన్. రామకృష్ణ, ఎస్. రామకృష్ణ, జి. మహేష్, జి. సాయి బాబా, కె. శేఖర్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి చెక్కు అందజేత




**యాచారం, నవంబర్ 11 (జనంసాక్షి):** ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ద్వారా యాచారం ఎస్బిఐలో యాచారం గ్రామానికి చెందిన దశరథ గౌడ్ గత సంవత్సరం 436 రూపాయలు ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టడం జరిగింది. జనవరిలో ఆయన చనిపోవడం జరిగింది. మృతి చెందిన దశరథ గౌడ్ కు నామినిగా ఉన్న కేశమోని యాదమ్మకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ద్వారా రూ. 2 లక్షల చెక్కు మంజూర అయింది. మంజూరైన చెక్కును బ్యాంకు మేనేజర్ మాన్య నాయక్ యాదమ్మకు అందజేశారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ చెప్పారు. ఖాతాదారులు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం యొక్క ప్రయోజనాలను పొందాలని అన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఈశ్వరరావు, క్యాషియర్ బాలకృష్ణ, పాల్గొన్నారు.

## అందెశ్రీ ఆకస్మిక మృతి బాధాకరం : అఫ్జల్ ఖాన్




**శామీర్ పేట్ (జనంసాక్షి):** ప్రముఖ తెలంగాణ కవి అందె శ్రీ మృతి చెందటంతో సీనియర్ ఉద్యమ కారులు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. తెలంగాణ ఉద్యమంలో ఆయన గేయాలు,పాటలు ప్రజలను ఉత్తేజ పరిచాయని అన్నారు. ధూంధాం సమయంలో జయ జయహె తెలంగాణ పాట ఎంత గానో ప్రజల్లో ప్రాచుర్యం పొందిందని, మాయమైపోతున్నడమ్మ అనే పాటకు ఆయనకు బంగారు కంకణం, నగదుతో పాటు ఎన్నో బిరుదులు వరించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు పి నర్సింహా రెడ్డి, రాజు,మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, మహ్మద్ గౌస్, మహ్మద్ అల్తాఫ్, విక్రమ్ ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ లేండాకూనే పైప్‌లైన్ పనులు... ప్రజల ప్రాణాలకు ముప్పు



ప్రమాదపుటంచన ప్రయాణం

పర్యవేక్షణ మరిచిన అధికారులు

- సూచనలు పాటించని గుత్తేదారు
- ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవ్వరు?

**మల్కాజిగిరి,నవంబర్ 11(జనంసాక్షి):** సంతోషిమా నగర్ చౌరస్తాలో 85 ల క్షలతో 500 మీటర్ల పొడవున ప్రస్తుతం జరుగుతున్న 1000 డయా వరద నీటి పైప్‌లైన్ పనులు అస్తవ్యస్తంగా, పూర్తిగా రక్షణ చర్యలు లేకుండా కొనసా గుతున్నాయి. కాంట్రాక్టు నిర్లక్ష్యం కారణంగా రాకపోకలు సాగించే ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. పనులు జరుగుతున్న ప్రాంతంలో కనీస భద్రతా చర్యలు లేకపోవడంతో రాత్రి సమయాల్లో వాహనదారులు, పాదచా రులు ప్రమాదపు అంచున ప్రయాణం చేయాల్సి వస్తుంది. పనులు చేపడుతు న్న కాంట్రాక్టర్లు తవ్విన గుంతల చుట్టూ సరైన రక్షణ గోడలు ఏర్పాటు చేయ లేదు. దీంతో ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో నడుస్తున్నారు. ఇంజ నీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రా క్టర్ ఆయన ఇష్టాను సారంగా రోడ్డుపై మట్టి పోసి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా లేక పర్యవేక్షణ బాధ్యత మరిచిన ఇంజనీరింగ్ అధికారులదా అని మండిపడుతున్నారు. ఉన్నతా ధికారులు తక్షణమే స్పందించి, ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాల ని స్థానికులు కోరుతున్నారు. ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని స్థానికులు పడుతున్నారు. కాంట్రాక్టర్ చేస్తున్న పనులపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని స్థానికుల కోరుచున్నారు.

# విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



- ప్రపంచకప్ విజేత భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యురాలు అరుంధతి రెడ్డి




**అల్వాల్, నవంబర్ 11 (జనంసాక్షి):** క్రీడల్లో రాణించాలనుకునే విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, రెండింటిని సమపాళ్లలో కొనసాగించాలని ప్రపం చకప్ విజేత భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యురాలు అరుంధతి రెడ్డి సూచించారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని కౌకూర్ ప్రభుత్వ హైస్కూల్‌లో ఆమెను పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు మురళీ కృష్ణతో కలిసి అరుంధతి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, "క్రీడల్లో ఎదగాలంటే చదువులు కూడా అంతే కీలకం. చిన్ననాటి నుంచే మన లక్ష్యాన్ని నిర్ణయించుకుని, ఆ దిశగా క్రమశిక్షణతో కృషి చేయాలి. కలల్ని నిజం చేసేందుకు పట్టుదల చాలా ముఖ్యం" అని పేర్కొన్నారు. కౌకూర్‌లోనే పుట్టి పెరిగిన తాను ఇదే ఊరిలో క్రికెట్ ఆడటం ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రారంభ దశలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, తల్లి భాగ్యరెడ్డి ఇచ్చిన అండ, ప్రోత్సాహం కారణంగా ముందుకు సాగగలిగానని అన్నారు. "బాలికగా క్రికెట్ ఆడుతున్నానని మా అమ్మను చాలా మంది విమర్శించారు. కానీ ఆమె మాత్రం నన్ను ఆపలేదు. ఆమె నమ్మకం, కష్టం, నా శ్రమ కలిసి నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చాయి" అని భావోద్వేగంగా చెప్పారు. ప్రాథమిక దశలో క్రికెట్ కిట్ కొనుగోలు చేయడానికి దాతలు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్మీ స్కూల్, భారతీయ విద్యాభవన్ తదితర సంస్థల్లో చదివినట్లు వివరించిన ఆమె, కౌకూర్ హైస్కూల్‌కు అవసరమైనప్పుడు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని మండల విద్యా అధికారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ నిర్వహించారు. పాఠశాల సిబ్బంది పారిజాతం, పీఆర్‌టీయూ నాయకులు కైలాపతి, జోనల్ పీఈటీ మురళి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో ఛాంపియన్‌గా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా




**శామీర్ పేట్ (జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లా కేంద్రం లో ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు నిర్వహిం చిన రాష్ట్రస్థాయి 58 వ సీనియర్ ఖో - ఖో టోర్నమెంట్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల జట్టు ఛాంపియన్ గా అవతరించిం దని. మహి ళల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచినట్టు రంగా రెడ్డి జిల్లా ఖో- ఖో సంఘం అధ్యక్ష కార్య దర్శు లు వి. మంజుల, తోట జయప్రకాష్, మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. జట్టు విజయ ంలో కీలక పాత్ర పోషించిన క్రీడాకారులను కోచ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో ఖో సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం సత్తిరెడ్డి అభినందించారు. గత 10 సంవత్స రాల తర్వాత ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల జట్టు ప్రథమ స్థానం సాధించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్ బెస్ట్ డిపెండర్ అవార్డ్ ను గున్న సుధీర్ కుమార్ మరియు కొమరం భీమ్ అవార్డు జానకిరామ్ కి ఎంపికైనట్లు తెలిపారు. తుముకుంటలో 10 రోజులపాటు క్రీడాకారులకు నిర్వహించిన శిక్షణ శిబిరం జట్టు విజయానికి దోహదం చేసిందని ఆయన అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో ఖో పురుషుల జట్టులో తూముకుంట మున్సిపాలిటీ కి చెందిన జైహింద్ ఖో ఖో క్లబ్ నుండి 8 మంది క్రీడాకారులు పాల్గొని మొదటి స్థానములో నిలిపి నందుకు తూముకుంట సీనియర్ క్రీడాకారులు క్రీడా కారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా జట్టు ప్రథమ స్థానం నిలిచిన సందర్భంగా తుం కుంట జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, ఉమ్మడి శామీర్ పేట్ యుటిఎఫ్ అధ్యక్షుడు తిరుమలేష్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో - ఖో సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ యాదవ్, సీని యర్ క్రీడాకారులు రఘు వర్ధన్ గౌడ్, సందీప్ గౌడ్, వినోద్ కుమార్, సోమేష్, సీనియర్ క్రీడాకారులు జట్టు సభ్యులను అభినందించారు.

## స్వీట్ల ఆఫర్ పేరిట మోసం జాగ్రత్త



**ఉప్పల్ నవంబర్ 11 (జనంసాక్షి):** స్వీట్ల ఆఫర్ పేరిట ఉప్పల్ పరిధిలోని సెవెన్ హెల్త్ కాలనీకి చెందిన నారాయణ అనే వ్యక్తి మోసపోయారు. రూ.20 స్వీట్స్ కొనుగోలు చేసి మరో 20 మందికి ఈ విషయాన్ని షేర్ చేస్తే, రూ.20 కిలోల స్వీట్స్ ఉచితంగా ఆన్ లైన్ డెలివరీ చేస్తామని వచ్చిన మెసేజ్ పై క్లిక్ చేశారు. దీంతో తన అకౌంట్ నుంచి రూ.14,567 పోగొట్టుకున్నట్లుగా వివరించారు.

# రాజీవ్ గృహకల్ప లో వేస్తున్న సీసీ రోడ్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి




**నిజాంపేట్ నవంబర్ 11(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో ఇటీవల కాంట్రాక్టర్లు వేస్తున్న సిసి రోడ్లలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేసినట్లయితేనే ప్రజలకు కొంతకాలం సౌకర్యంగా ఉంటాయని సిసీ రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కొద్దిపాటి రోజుల్లోనే రోడ్లు దెబ్బతింటాయని సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ రాథోడ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బీసీ రోడ్డు నాణ్యత పై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సభ్యులు .. సంతోష్ రాథోడ్ మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప లో ఇటీవల చేపట్టుచున్న సీసీ రోడ్లలో 31బ్లాక్ నుంచి సాయి బాబా వరకు రోడ్డు వేసి 4 నాలుగు రోజులు అయినప్పటికీ సీసీ రోడ్డుపై చుక్క నీరు పోయడం లేదని, నాణ్యత లేకుండా చేస్తున్నారని, కొత్త గా నిర్మించిన సీసీ రోడ్డు. పై నుంచి నీటి నిల్వలతో క్యూరింగ్ చేస్తేనే దృఢంగా ఉంటుందని ఇలాగే వదిలివేస్తే వాహనాలు, బరువుతో కలిగిన నీటి ట్యాంకర్లు ఇదే రోడ్లపై వెళ్లినట్లయితే మరింత దెబ్బతింటాయని సదర్ కాంట్రాక్టర్ సదర్ కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా ఇష్టానుసారంగా తనకు కాంట్రాక్టు డబ్బులు వస్తే చాలు వ్యవహరిస్తున్నట్లు తేటతెల్లమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా పై అధికారులు ఇప్పటికైనా పై అధికారులు రోడ్ల నాణ్యత పై విచారిస్తే రోడ్డు నాణ్యత రోడ్డు నాణ్యత బట్టబయలు అవుతుందని, సదర్ కాంట్రాక్టర్ రోడ్ల నిర్మాణం పై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పి. స్వామి, తిరుపతి, ఆకుకూర రెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితీ శిఖరం అందెశ్రీ

- సీపీఐ ఆధ్వర్యంలో అందెశ్రీ కి ఘన నివాళి




**కాప్రా, నవంబర్ 11 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర కవి, ఉద్యమకారుడు, సాహితీవేత్త అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ విచారం వ్యక్తం చేశారు. ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్ మాట్లాడుతూ అందె శ్రీ ఆకస్మిక మరణం తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు..మచ్చుకైనా లేడు చూడు అందెశ్రీ లాంటోడు' ఎర్ర సముద్రం సినిమా కోసం అందె ఎల్లయ్య రాసిన ఈ గేయాన్ని సాంస్కృతిక, సాహితీ చేసుకుంటుందన్నారు. ప్రజాకవి, రచయిత అందెశ్రీ బడికి పోని అందెశ్రీ, గొర్రెల కాపారి, కూలీ గా బతుకీడిన ఆయన ఎన్నో అద్భుతమైన పాటల కు ప్రాణం పోశారన్నారు. డాక్టరేట్, పద్మశ్రీ, నంది అవార్డులు అందెశ్రీ సొంతం. తెలంగాణ సాహితీ లోకంలో ఒక మహానుభావుడిని, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కవిని కోల్పోయామని అన్నారు. జయ జయహే తెలంగాణ పాట ద్వారా తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని బలోపేతం చేసిన అందెశ్రీ సేవలు చిరస్మరణీయమని, రాష్ట్ర అవతరణలో మలిదశ ఉద్యమంలో ఆయన పాత్ర అత్యంత కీలకమైందని, ఆయనకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధర్మేంద్ర, నేతలు నర్సింహా రావు, సత్యనారాయణ, మహేష్, అక్షర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జపాల శివకుమార్‌కు ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ సర్టిఫికెట్

**యాచారం,నవంబర్11, (జనంసాక్షి):** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన జాపాల శివకుమార్ కు ఉత్తమ స్పీకర్ అవార్డు అవార్డు ప్రధానం చేశారు. హైదరాబాద్‌లోని మినర్వా గ్రాండ్ హెూటల్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్ఫూర్తి బ్యాచ్ (255) రెండు రోజులపాటు శనివారం, ఆదివారం మోటివేషనల్ "ట్రైన్ ది ట్రైనర్" వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జపాల శివకుమార్ ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ బోధనలు చేపడుతూ చురుకుగా పాల్గొని, తన అసాధారణ ప్రదర్శనతో ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సర్టిఫికెట్‌ను ప్రముఖ టాలీవుడ్ నటుడు, నేషనల్ ట్రైనర్, ప్రొడ్యూసర్ కె.వి. ప్రదీప్, ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీమతి కె. మాధవి, నేషనల్ గవర్నింగ్ బాడీ సభ్యుడు శ్యామ్ రథోడ్, అలాగే ఈ బ్యాచ్ ఇన్‌చార్జ్ వాడేకార్ లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ఉచితంగా వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్, లీడర్‌షిప్ వంటి అంశాలపై శిక్షణ అందిస్తూ, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ముందంజలో ఉంది.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ..ఈ ట్రైనింగ్ ద్వారా నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస శిక్షణగా అందించి, సమాజ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ అందిం చనున్నాను అని తెలిపారు .30 మంది ట్రైనర్లలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, రీజియన్ వన్ ప్రెసిడెంట్ జి. రవికుమార్, నేషనల్ గవర్నింగ్ బాడీ సభ్యులు, పాల్గొన్న ట్రైనర్లు అందరూ ఆయనను అభినందించారు.



# నందీశ్వరునికి అర్చకుని కొరత




**యాచారం,నవంబర్ 11(జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి లోని నందీశ్వర ఆలయం ఇబ్రహీంపట్నం నియోజక వర్గం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎంతో పేరు ప్రఖ్యాతగాంచిన ఆలయముగా చెప్పుకోవచ్చు కానీ నేడు అర్చకుడు లేక ధూప దీప నైవేద్యాలు అందుకోలేకపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతి పురాతనమైన ఏకశిలా నందీశ్వర ఆలయం దేశంలోనే సుందరంగా చాలా చరిత్రగా తీర్చిదిద్దిన శిల్పకళాన్ని ఎంతో మహత్యం గల ఈ ఆలయానికి నేడు సమయానికి అర్చకుండకపో వడంతో దినదినాన అభివృద్ధి చెందాల్సింది.అభివృద్ధి కుంటుపడుతూ ఉంది. అర్చకులు లేకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేని లేని పరిస్థితిలో ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు, స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గుడిని సందర్శించి తాత్కాలిక అర్చకులను కాకుండా శాశ్వతమైన ఒక అర్చకులు తీసుకువచ్చి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు. రాష్ట్రంలో ఎండోమెంట్ ఎన్నో ఆలయాలను ఆ దీనిలోకి తీసుకొని మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి పథంలో నడుపుతుంటే నందీశ్వరాలయాన్ని ప్రైవేటు ఆలయంలో ఉండడంతో దానికి అభివృద్ధికి మార్చుకోలేకపోతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవుడు అందరికీ సమానమే అందరూ పూజించొచ్చు కానీ సంబంధిత ఆలయ వ్యవస్థాపకులు వారి వారసులు నిర్లక్ష్యంతో అభివృద్ధి జరగలేకపోతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న చిన్న ఆలయాలు ఎంతో గొప్పగా కేసు దిగుతున్న తరుణంలో ఎంతో పేరు ప్రతిష్టలు కలిగిన నందీశ్వరునికి అభివృద్ధికి నోచుకోలేకపోతుందని అంటున్నారు. తక్షణమే మెరుగైన పూజలు అందేలా ఆలయ అర్చకులను ఏర్పాటుచేసి అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతున్నారు.

# ఓయూ మెడికల్ కాలేజ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ కృష్ణమూర్తి



**ఓయూ నవంబర్ 11 (జనంసాక్షి):** ఉస్మానియా మెడికల్ కాలేజ్ అలుమ్నీ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. మొత్తం 218 ఓట్లలో 183 ఓట్లు సాధించి విజయం సాధించారు. ఆయనకు సమీప ప్రత్యర్థి డాక్టర్ సాయిరాం. కొత్త ఎగ్జిక్యూటివ్ కమిటీలో ఓబిజివై విభాగాధిపతి డాక్టర్ అనిత సహా పలువురు సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు చేరారు.

# 102 సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**మర్పల్లి నవంబర్ 11 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలని 102 కెప్టెన్ భరత్ అన్నారు. పీఎం శ్రీనివాస్, 102 జిల్లా కోఆర్డినేటర్ ప్రదీప్ ఆదేశాలనుసారం 102 క్యాప్టెన్ భరత్ మంగళ వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రారంభించిన అమ్మవడిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గర్భిణీలు ప్రసవం కంటే ముందు, ఆసుపత్రిలో చెకప్ కోసం, ప్రసవం కోసం వచ్చేందుకు, తర్వాత తల్లి బిడ్డలను ఇంటికి చేర్పించేందుకు ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మాధురి, స్వాతి, ఏఎన్ సి, గర్భిణీలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడిగా వెంకట్

**మర్పల్లి నవంబర్ 11 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మర్పల్లి మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన షాపురం వెంకట్ ముదిరాజ్ ఎంపిక చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ బ్యాంకెట్ హాల్లో వికారాబాద్ నియోజకవర్గం సోషల్ మీడియా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, హాజరై వెంకట్ ముదిరాజ్ కు మండల సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకట్ ముదిరాజ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకీ బాధ్యత అప్పగించిన గడ్డం ప్రసాద్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ కు సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ చామల రఘుపతి రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాను ఉపయోగించుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మండలంలో గ్రామ కోఆర్డినేటరులు ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న పనులను గ్రామ వాట్సాప్ గ్రూప్ లలో ప్రతిరోజు షేర్ చేయాలని. కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధించిన వార్తాపత్రికల క్లిప్స్ లను ప్రతిరోజు సోషల్ మీడియాలో షేర్ చేసి లైక్ కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సతీష్, ఏఐసీసీ ప్రధాకార్యదర్శి సంతోష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.



## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



కొడంగల్ ,నవంబర్ 11(జనంసాక్షి): కొడంగల్ పట్టణ కేంద్రంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ మాట్లాడుతూ ఆయన సేవలను గుర్తు చేస్తూ ఆజాద్ అడుగు జడలో నడవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జాహేద్ హుసేన్, మొహమ్మద్ రహీం, మొహమ్మద్ నసిర్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు రామేశ్వర్ ఆర్థిక సాయం



మర్పల్లి నవంబర్ 11 (జనంసాక్షి): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రానికి చెందిన సరిత (32) సోమవారం రాత్రి అనారోగ్యం తో మృతి చెందింది. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మదుగు రామేశ్వర్ వారి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తక్కలి సాయిలు, తక్కలి శేఖర్, కోహీర్ బాలయ్య, కర్నె పెంటన్న, పసుల మారుతి, పోలాస్ పృథ్వీరాజ్, బేగారి శోభన్, పూలపల్లి శేఖర్, మహిపాల్, లింగం తదితరులు ఉన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

కొడంగల్ ,నవంబర్ 11 (జనంసాక్షి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో భారతరత్న, స్వతంత్ర భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ విద్యా దినోత్సవాన్ని కళాశాల ఐ. క్యూ. ఎ. సి మరియు ఎన్. ఎస్. ఎస్. యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమర యోధుడే గాక విద్య పట్ల ఆధునిక భావాలు గల గొప్ప దార్శనికుడని, విద్య అనేది ఏ ఒక్కరి ఆస్తి కాదని, కుల, మత, లింగ వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్నది ఆయన ఆశయం అని తెలిపారు. అంతేగాక విద్య అనేది స్వేచ్ఛకు పాస్ పోర్ట్ లాంటిదని, జాతి నిర్మాణానికి, నైతిక విలువలు పెంపొందించ డానికి, మానవుని ఉత్తమ భవిష్యత్తుకు విద్య ఒక్కటే మార్గమన్నారు. విద్యార్థి కేంద్రీకృత విద్య, ప్రయోగాత్మక విద్య, నైపుణ్య ఆధారిత విద్య, సృజనాత్మక, గుణాత్మక మరియు విలువలతో కూడిన విద్య నేటి సమాజానికి అవసరమని ఆయన అభిప్రాయ పడేవారన్నారు. విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడి వెలుగు లోకి తెచ్చేది విద్య అని, జాతీయ విద్యా దినోత్సవం స్ఫూర్తిగా విద్యార్థులందరూ సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ.క్యూ. ఎ.సి. సమన్వయ కర్త టి.రాంబాబు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.ఆర్.శ్రీనివాస్, డా. ఇ. సోమ్లా, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు




కాప్రా, నవంబర్ 11 (జనంసాక్షి): డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఆమె నివాసంలో కార్యకర్తలు అభిమానుల మధ్యన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అభిమానులు, డివిజన్ అధ్యక్షులు డివిజన్ కాలనీ వాసులు పావని రెడ్డిని కలిసి పూల గుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మొలకెత్తని బీట్రూట్ పంటపొలాన్ని పరిశీలించిన అధికారులు



చేవెళ్ల, నవంబరు 11 (జనంసాక్షి): మొలకెత్తని బీట్రూట్ పంట వివరాలను ఉన్నతాధికారులకు నివేదిక పంపించడం జరుగుతుందని చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. మంగళవారం చేవెళ్ల మండలంలోని కందవాడ గ్రామంలో రైతులు సాగు చేసిన బీట్రూట్ పంటపొలాన్ని వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...మైకో కంపెనీ నుంచి కొన్న విత్తనాలు, సరిగా మొలకెత్తలేదని రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంట పొలాన్ని సందర్శించడం జరుగుతుందన్నారు. చేవెళ్లలో రైతులు కొనుగోలు చేసిన విత్తనల పర్టిలైజర్ దుకాణంలో రికార్డులు తనిఖీలు పరిశీలించడం జరిగిందన్నారు. పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారుల కు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

## శంషాబాద్‌లో గుండె పోటుతో వ్యక్తి మృతి



రాజేంద్రనగర్, నవంబర్ 11 (జనంసాక్షి): శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుండె పోటుతో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బిహార్ రాష్ట్రానికి చెందిన మొహమ్మద్ అంబర్ అలీ (32) అనే వ్యక్తి గత ఐదు నెలలుగా సంఘీగూడలో కిరాయికి ఉంటూ క్రేన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం ఛాతినొప్పి రావడంతో గదిమాలిక్ వెంకటేష్ అతనిని శంషాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లాడు. అక్కడి వైద్యుల సూచన మేరకు ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కి తరలించగా, అక్కడికి చేరుకునే సమయానికే వైద్యులు అంబర్ అలీ మరణించినట్లు ప్రకటించారు.ఈ ఘటనపై ఫిర్యాదు దారుడు ఇమాముద్దీన్ మియా ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాక్టర్ ఆటో ఢీకొని ట్రాక్టర్ డ్రైవర్ మృతి

### ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు



తలకొండపల్లి నవంబర్ 11 (జనంసాక్షి): తలకొండపల్లి మండలంలోని వెంకట్రావుపేట్ గేటు సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా,మరొకరి పరిస్థితి విషమంగా మారింది.మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన ట్రాక్ట ర్ తలకొండపల్లి వైపు వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొనడంతో ట్రాక్టర్ ఇంజన్ తిరిగి బోల్తాపడడంతో ట్రాక్టర్ డ్రైవర్ పోలే రాములు(40) తీవ్రంగా గాయపడి ప్రమాద సంఘట స్థలంలోనే మృతి చెందాడు.యడవల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కాలూరి వీరేష్ తీవ్ర ంగా గాయపడ్డారు.ఆటో డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం వెల్దండ యేన్నం ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## దేశరాజధాని ఢిల్లీలో బాంబుపేల్లు ఘటన భాధకరం

చేవెళ్ల, నవంబరు 11 (జనంసాక్షి): దేశ రాజధాని ఢిల్లీలో బాంబు పేలుడు సంఘటన జరగడం చాలా భాధకరమని సీపీఐ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు ఎం.ప్రభులింగం అన్నారు. మంగళవారం చేవెళ్లలో ఆయన మాట్లాడుతూ...దేశ రాజధాని రెడ్‌ఫోర్ట్ సమీపంలో జరిగిన భయంకరమైన బాంబు పేలుడులో చనిపోయిన వారిని ప్రభుత్వం తక్షణే ఆదుకోవాలన్నారు. మృతి చెందిన వారికి రూ.కోటి రూపాయలు, గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇవ్వడంతో మెరుగైన వైద్యసహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఏదిఏమైనా దేశంలో శాంతి భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఢిల్లీలో జరిగిన ఘటన కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు. సంఘటన జరిగిన తర్వాత ప్రజలంతా ఐక్యంగా శాంతి సమరంగా మెలగాలన్నారు. బాంబు పేల్లలకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా జాగ్రత్తగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వార్షికోత్సవం

- ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి హాజరు



మొయినాబాద్ నవంబరు 11 (జనంసాక్షి): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107 వ వార్షికోత్సవ పురస్కారానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారంలో గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అనంతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బ్యాంకు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి బ్యాంకు సిబ్బందిని ఆయన ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బ్యాంకు ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అన్ని సౌకర్యా లు కల్పిస్తున్న బ్యాంకు సిబ్బందిని ఆయన అభినందించారు. బ్యాంకు సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ గణేష్ కుమార్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బౌరంపేట ప్యాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య ముదిరాజ్ జన్మదిన వేడుకలు




నిజాంపేట్ నవంబర్ 11(జనంసాక్షి): కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డు ప్రెసిడెంట్, బౌరంపేట్ ప్యాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ని మంగళవారం శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు శ్రీశైలం యాదవ్, మల్లేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఆస్తి దొంగతనం కేసు

రాజేంద్రనగర్, నవంబర్ 11 (జనంసాక్షి): శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆస్తి దొంగతనం ఘటన వెలుగుచూసింది. రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం ఫిర్యాదుదారుడు దాదిరెడ్డి వాసుదేవరెడ్డి (54), వ్యాపారి, వివేకానందనగర్, శంషాబాద్ నివాసి, తొండుపల్లి గ్రామం సర్వే నంబర్ 94లో 620 గజాలు, సర్వే నంబర్ 3/ఆర్ 727 గజాల రెండు ప్లాట్ల యజమాని. ఈ ప్లాట్ల చుట్టూ ప్రీ-కాస్ట్ గోడ నిర్మించుకున్నాడు. నవంబర్ 11 ఉదయం 10 గంటల సమయంలో ప్లాట్లు సందర్శించిన ఆయనకు ఎలక్ట్రికల్ మీటర్, ఎంసీబీ, సర్వీస్ వైర్, బల్బులు, రెండు కుర్చీలు కనిపించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై శంషాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సాయి శ్వాస.. సేవే ధ్యాస

**చేతికి వెముకే లేని అన్నదానాలు** **ఆధ్యాత్మిక తత్పరుడు వేములపల్లి వెంకన్న**






**ఖమ్మం (జనంసాక్షి) :** మానవసేవే మాధవ సేవ పరమాత్ముడు చెప్పిన ఈ నిగూఢ సత్యాన్ని విస్మరిస్తున్న నేటి జనం భక్తి డోలికల్లో తేలియాడుతూ సేవా తత్పరతను మాత్రం విస్మరిస్తున్నారు. శిల్పాలలో దేవుడిని చూస్తున్న మనుషులు తోటి మనుషుల్లో మాత్రం మనిషిని చూడలేకపోతున్నాడు. ఇలాంటి అమానవీయ తత్వం రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో నిత్యం "సాయి నామస్మరణ" చేస్తూనే మానవ సేవను అదే రీతిలో కొనసాగిస్తున్నారు ఖమ్మం నగరం గాంధీ చౌక్ ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపారి వేములపల్లి వెంకటేశ్వరరావు. అందరూ "వెంకన్న"గా పిలుచుకునే ఆయన సాయిబాబాను నిత్యం కొలుచుకునే పరమ భక్తుడు. గుడిలో దేవుడిని చూసే దృష్టితోనే సమాజంలో మనుషులను చూస్తున్న వెంకన్న దైవ సంకల్పం చూపరులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆ సాయిని మనసా, వాచా, కర్మణా అనుసరిస్తూ నిత్యం మానవ సేవలో తరిస్తున్న వేములపల్లి వెంకటేశ్వరరావు గురించి తెలుసుకుందాం రండి.. ఖమ్మం నగరం గాంధీ చౌక్ ప్రాంతంలో ప్రముఖ వ్యాపారిగా ప్రసిద్ధి చెందిన వెంకన్న షిరిడి సాయిబాబా భక్తుడు. గాంధీ చౌక్ లోని సాయిబాబా ఆలయంలో నిత్యం దేవుడిని దర్శించుకుంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలను ఆచరిస్తూ ఉంటారు. అంతటితో ఆయన చేతులు దులుపుకోరండోయ్.! ప్రతి గురువారం సాయిబాబా నామస్మరణ చేస్తూ సుమారు 1500 నుంచి 2000 మంది భక్తులకు అన్న ప్రసాదం అందజేయడం ఆయన ప్రత్యేకత. అంతేకాదు గురు పౌర్ణమి రోజున వేలాది మంది ఖమ్మం నగర వాసులకి అన్నదానంతో పాటు పాటు ప్రత్యేకంగా తయారు చేయించిన లడ్డూ ప్రసాదాన్ని అందజేసి వారి అభిమానాన్ని చూరగొన్నారు. ఇక కార్తీకమాసం వచ్చిందంటే ఆయన భక్తి పారవశ్యంలో మునిగిపోయి అదే క్రమంలో ప్రతి భక్తుడిలోనూ దేవుడిని దర్శించుకుంటూ కాలం గడుపుతారు. కార్తీక మాసం లో మాధవ సేవ ఆచరిస్తూ మానవ సేవ కోసం రోజు 250 మందికి అన్నదానాలతో పాటు ప్రత్యేక సేవా కార్యక్రమాలు చేయడం ఆయనకు అలవాటు. మరీ ముఖ్యంగా కార్తీక మాసం చలికాలం రోజులు కావడంతో చిరు వ్యాపారులు, రోడ్ల వెంట భిక్షాటన చేసే అభాగ్యులు, అన్నార్తులకు దుప్పట్లను పంపిణీ చేస్తూ మానవ సేవలో మాధవుడిని వెతుక్కునే భాగ్యాన్ని పొందుతారు. ఇలా ఓ పక్క వ్యాపార లావాదేవీలు చూసుకుంటూ ఖమ్మం నగరంలోనే ప్రముఖ వ్యాపారిగా పేరుగాంచిన



వేములపల్లి వెంకన్న మరో వైపు సాయి బాబా భక్తుడిగా చేతికి వెముకే లేని సేవలు చేస్తూ కీర్తి పొందుతున్నారు.





# సంపాదనలో సగం.. సేవకే అంకితం



## కష్టాలు చూసింది.. కన్నీళ్లు తుడవాలనుకుంది

**ఉన్నత చదువు చదివి.. సేవకోసం కదిలింది ● తన ఇంటినుంచే అన్నదానం ప్రారంభించిన పావని**



**హైదరాబాద్, నవంబర్ 11 (జనంసాక్షి) :**

చదువుకునే వయస్సులో, ఉద్యోగం చేసే వయస్సులో ఎవరైనా సెలవులు ఎప్పుడు వస్తాయా, ఏ రోజు సెలవు దొరుకుతుందా అని ఎదురు చేస్తుంటారు. కొందరు సినిమాలు, షికార్లు తిరగడానికి, మరికొంత మంది విశ్రాంతి తీసుకోవడానికి, అతి కొంతమంది మాత్రమే సమయాన్ని మరోరకంగా వినియోగిస్తారు. వాయిదా పడిన పనులు చేసుకోవడానికి, సమాజ సేవలో భాగం అవ్వడానికి. ఆ కోవలోనే కొనసాగుతుంది కుమారి ఓ పావని..! చదువుతూనే సమాజ సేవలో, ఉద్యోగం చేస్తూ సమాజ సేవలో ఆనందాన్నీ వెతుకుంటుంది. ట్యూషన్స్ చెప్తే వచ్చే డబ్బులను సేవకే, ఉద్యోగం చేస్తూ వచ్చే జీతంలో సగం సేవలకు వినియోగిస్తూ నిరంతన సేవ కార్యక్రమాలతో కొనసాగుతుంది.

చిన్నతనంలో ఆనందంగా కొనసాగిన జీవితం. కాలం ఒకేలా ఉండదు, మనిషి అనుక్షణం పరీక్షిస్తూనే ఉంటుంది. ఆ కాలపరీక్షలో హైస్కూల్ స్థాయి విద్యను అభ్యసించే సమయంలోనే తండ్రి కుటుంబాన్ని వదిలేసి వెళ్ళిపోయాడు. క్లిష్ట పరిస్థితులు ఉన్న సమయంలో తల్లి ఉద్యోగానికి దూరమైంది. బతుకు క్లిష్టంగా మారింది. ఆర్థిక పరిస్థితులు చిన్నాభిన్నం అయ్యాయి. చదువు సాగుతుందో లేదో తెలియని పరిస్థితి. ఒక్కపూట ఆకలి తీరితే రెండుపూటలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు. బ్రెడ్‌తో ఆకలి తీర్చుకున్న సందర్భాలు ఎన్నో ఎన్నెనో. గుడిలో ఐదు రూపాయల పులిహోర కొనుకొని ఆకలి తీర్చుకున్న సందర్భాలు ఎన్నెనో. అలాంటి స్థితులలో విద్యను అభ్యసిస్తూ సాగుతున ప్రయాణం, డాక్టర్ కావాలనే చిన్నపట్టి కల కలలానే మిగిలిపోయింది. అయినా కూడా చదువులో రాణిస్తూ ఎం ఫార్మసీ పూర్తిచేసింది. చదువుతూనే ట్యూషన్స్ చెప్తూ, చదువు పూర్తయ్యాక ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ సంపాదించే సంపాదనలో సగం సమాజ సేవలో తనవంతుగా సహాయం చేస్తూ వస్తుంది. సమాజంలో ఆకలితో ఎవ్వరు ఉండొద్దు అనే ఆలోచన కలగడంతో స్కై ఫౌండేషన్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా చేరి తనవంతుగా నిరంతరం సేవలు కొనసాగిస్తూ వస్తుంది.







ఆకలితో ఎవ్వరు పస్తులు ఉండొద్దు అనే ఆలోచనతో నేను స్కై ఫౌండేషన్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా చేరి నా వంతుగా నేను సహాయకార్యక్రమాలు చేస్తున్నాను. మొట్టమొదటగా అన్నదాన కార్యక్రమం మా ఇంట్లో నుంచే ప్రారంభం చేశాను. ఆకలి తీర్చేటప్పుడు వాళ్ల కళ్లలో వచ్చిన ఆనంద బాష్పాలు, వాళ్ల మాటలు నన్ను మరింత దృఢ సంకల్పానికి నాంది పలికేలా చేసాయి. ప్రారంభం నుంచి నేటి వరకు నిరంతరం సేవలు కొనసాగిస్తూనే ఉన్నాను. ఆడపిల్లలు ఎవ్వరూ కూడా ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ఆత్మస్థైర్యం విడిచిపెట్టవద్దు. కష్టాలు రావొచ్చు, కానీ పోరాడితే ఎలాంటి కష్టమైనా ఓడిపోవాల్సిందే.

**ఓ.పావని, వైస్ ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్**